నెమలివాహన సేవలో హనుమయ్యా..

- ఊర్కొండపేట భక్తులతో కిటకిట..

నెమలి వాహనంపైఊ రేగుతున్నహ నుమంతుడు

ఊర్కొండ, ఫిబ్రవరి 8 : మండలంలోని ఊర్కొండపేట బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆరోరోజు పబ్బతి ఆంజనేయస్వామి నెమలి వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తులతో భజనలు చేసుకుంటూ ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. అంతకుముందు బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకులు దత్తుశర్మ, శ్రీనుశర్మ, ప్రవీణ్‌శర్మ లు ఉదయం నుంచి స్వామివారికి పంచామృతాభిషేకాలతో పాటు అష్టోత్తర పూజలు చేశారు. ఇప్పపహాడ్‌కు చెందిన మాజీ అలయ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి గురువారం స్వామివారిని దర్శనం చేసుకొని ఆలయ అభివృద్ధికి తనవంతు సాయంగా రూ.లక్ష చెక్కును ఉత్సవ కమిటీకి అందజేశారు

నిబంధనల ప్రకారమే నిర్వహించాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 8: ఆర్టీసీ నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ ఆర్.ఎం శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆమె పరిశీలించారు. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్న దుకాణాలు నిబంధనల ప్రకారమే నడపాలన్నారు. త్వరలోనే బైక్‌పాయింట్ కూడా ఏర్పాటవుతుందన్నారు. ప్రయాణికుల కోసం బస్టాండ్‌లో వసతులు కల్పిస్తామన్నారు. ఆమె వెంట డిపో మేనేజర్ దేవరాజు, సిబ్బంది బాల్‌రెడ్డి, చారి, ఠాగూర్ ఉన్నారు.

బిజినేపల్లి బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్ఎం శ్రీదేవి

సాధనతోనే క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

- మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 8 : క్రమశిక్షణ, సాధనతోనే క్రీడల్లో నైపుణ్యత వస్తుందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పేర్కొన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో ఫుట్‌బాల్ క్రీడాకారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఫుట్‌బాల్ క్రీడాకారులకు క్రీడాదుస్తులతో పాటు గోల్‌పోస్టును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా ప్రపంచంలో ఫుట్‌బాల్ ఆట ప్రత్యేక స్థానం వహించిందని చెప్పారు. క్రీడల్లో పడి చదువును నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, కోచ్ వెంకట్‌రాం పాల్గొన్నారు.

కూలీలకు వందరోజులు పని కల్పించాలి

ఫీడర్ చానల్‌ప నులనుప రిశీలిస్తున్నఅధి కారిన ర్సింగరావు

- డీఆర్‌డీఏ నర్సింగరావు

బిజినేపల్లి, ఫిబ్రవరి 8: ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని తప్పనిసరిగా కల్పించాలని డీఆర్‌డీఏ నర్సింగరావు అన్నారు. గురువారం మండలంలోని వట్టెంలో ఫీడర్ చానల్ పనులు, మల్బరీ మొక్కల పెంపకం పరిశీలించారు. బిజినేపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి దృష్ట్యా కూలీలకు పనులు జరిగేచోట టెంటు, మంచినీటి సౌకర్యం, పనిముట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతికూలీకి కనీసం వంద రోజుల పని కల్పించడంతోపాటు కూలీల శాతాన్ని పెంచాలని సూచించారు. నిత్యం క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని సిబ్బంది ని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణయ్య, రాజేశ్ ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

కొల్లాపూర్, ఫిబ్రవరి 8: ఈనెల 15న గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎల్లూరు రోడ్డులోని గిరిజన భవనం వద్ద కార్యక్రమం నిర్వహణకు స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ సొంటె రాజయ్య, గిరిజన నాయకులు గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శంకర్‌నాయక్, గోవిందనాయక్,గో పాల్ నాయక్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

నర్సరీల పరిశీలన

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 8: మండలంలోని చిన్నకొత్తపల్లిలో నర్సరీ కేంద్రాన్ని ఎంపీడీవో కృష్ణయ్య గురువారం పరిశీలించా రు. ఈసందర్భంగా మాట్లాడుతూ వచ్చే వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. మొక్కలను వచ్చే హరితహారం నాటికి నాటేందుకు వీలుపడేలా పెంచాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319433-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్

- ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు చర్యలు
- నాగర్‌కర్నూల్ అదనపు ఎస్పీ రామేశ్వర్
- మన్ననూర్ గురుకుల బాలికల కళాశాలలో అవగాహన

కార్యక్రమంలో మాట్లాడుతున్నఅడి షనల్‌ఎస్పీరా మేశ్వర్

అమ్రాబాద్, ఫిబ్రవరి 8: మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని అడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ అన్నారు. గురువారం మండలంలోని మన్ననూర్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్, యాంటీ ఉమెన్ ట్రాప్ టీమ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామని, చిన్న పిల్లల సంరక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందని చెప్పారు. నేరుగా సంప్రదించలేని వారు సెల్ నెంబర్ 87126 57676కు లేదా 100కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో అమ్రాబాద్ సీఐ శంకర్‌నాయక్, ఎస్సై నరేశ్, షీటీమ్ ఇన్‌చార్జి విజయలక్ష్మి, సిబ్బంది వెంకటయ్య, పద్మ, వెంకట్‌నాయక్ పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించొద్దు

చారకొండ, ఫిబ్రవరి 8 : గ్రామాల్లో పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీడీవో వెంకటేశ్ అన్నారు. గురువారం శాంతిగూడెంలో స్పెషల్‌డ్రైవ్‌లో భా గంగా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలం తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నా రు. కార్యక్రమం లో విండో చైర్మన్ గురువయ్య గౌడ్, ఎంపీటీసీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 8 : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటుగా పారిశుధ్యానికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని ఎంపీడీవో ఆంజనేయులు కోరారు. గురువారం మండలంలోని ఎల్లికల్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఈజీఎస్ పనులను పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి అభిజిత్‌రెడ్డి ఉన్నారు.

ఉప్పునుంతలలో

ఉప్పునుంతల, ఫిబ్రవరి 8: మండల పరిధిలోని కంసానిపల్లిలో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం ఎంపీడీవో లక్ష్మణ్‌రావు పరిశీలించారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజేశ్, సత్యనారాయణ ఉన్నారు.

చారకొండ గ్రామసభలోఅధి కారులు

చెంచుపెంటల్లో 'ఉపాధి' పనులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 8: నల్లమలలోని అమరగిరి చెంచుపెంటలో గిరిజన కూలీలకు ఉపాధిహామీ పథకం ద్వారా పనులు కల్పించేందుకు గురువారం ఎంపీడీవో చెన్నమ్మ చెంచుపెంటను సందర్శించారు. ఉపాధికి స్థానికంగానే పనులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఐటీడీఏ టీఏ మధు, మల్లేశ్ ఉన్నారు.

చెంచులతో మాట్లాడుతున్న ఎంపీడీవో చెన్నమ్మ

కేరళ ప్రభుత్వంపై కేంద్రం వైఖరి సరికాదు

నాగర్‌కర్నూల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 8: కేరళలో వామపక్ష (సీపీఎం) ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని సీఐటీయూ నాయకులు తప్పుబట్టారు. ఈ మేరకు గురువారం నాగర్‌కర్నూల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం కేరళలో విద్వేషపూరితంగా కక్షసాధింపు ధోరణి అవలంభిస్తున్నదని, అక్కడి గవర్నర్ ఆరీఫ్ అహ్మద్‌ఖాన్ ద్వారా అసెంబ్లీలో అనేక రకాల బిల్లులకు ఆమోదం తెలుపకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కేవలం మోదీకి అనుకూలంగా లేరనే ఉద్దేశంతో దక్షిణాది రాష్ట్రాలకు నిధుల కేటాయింపులోనూ వివిక్ష చూపుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో రామయ్య, జిల్లా కోశాధికారి అశోక్, సత్యనారాయణ, శివ, సురేశ్, సుధాకర్, రాజు, ఆంజనేయులు, వీరేంద్ర పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోవాలి

లింగాల, ఫిబ్రవరి 8: కేంద్రం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎం పీడీవో గీతాంజలి అన్నారు. చేతివృత్తులతో జీవనోపాధి పొందుతున్న కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మంగలి, చాకలి, వడ్డెర, అ వుసలి, కంసాలి, ఉప్పరి, ఎరుకల, మేదరి, మత్స్యకారులు, దర్జీ, మోచీలు, పూల విక్రేతలు, తాళాలు బాగుచేసే తదితర చేతివృత్తుల వారికి వర్తిస్తుందన్నారు.

మానవత్వానికి ప్రతీక రక్తదానం

- మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 8: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి ప్రతీక అని మోటివేషనల్ స్పీకర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు బ్రదర్ షఫీ అన్నారు. 'హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్'(ఆరోగ్యవంతమైన జీవితం నా జన్మహక్కు) సంస్థ జిల్లా ప్రతినిధి, మహ్మద్ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని షాలీఖాన్ వీధిలో సీపీఐ కార్యాలయం వద్ద తలసేమియా బాధితుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరానికి సంస్థ వ్యవస్థాపకుడు ప్రకాశ్‌శాస్త్రితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిత్యం రక్తం అవసరమయ్యే తలసేమియా బాధితుల కోసం రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రకాశ్‌శాస్త్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితులపై తమసంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు ప్రముఖ వైద్యులు నవీన్‌కుమార్, చక్రధర్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సీపీఐ జిల్లా నాయకులు ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు కరణ్‌లాల్, అరబ్బీ పాఠశాల కార్యదర్శి సయ్యద్ రఫియోద్దిన్ పాల్గొన్నారు.

ఇంటికి చేరిన కిడ్నాపైన బాలుడు

పోలీసు స్టేషన్‌లో కిడ్నాపైన బాలుడు

- తేలని కిడ్నాపర్ల వ్యవహారం

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి 8: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ శ్రీశైలం కుమారుడు సత్యం(4) బుధవారం గ్రామంలో టూషన్‌కు వెళ్లి సాయంత్రం ఇంటికి వస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి కిడ్నాప్ చేశారు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మే రకు ఎస్సై రాములు ఆధ్వర్యంలో పోలీసు బృందాలు గాలించారు. ఇదిలా ఉండగా గురువారం అర్ధరాత్రి సత్యం ఏడుస్తూ ఒక్కడే ఇంటికి వచ్చాడు. ఈ విషయమై ఎస్సై రాములును వివరణ కోరగా, బాలుడు ఏమీ చెప్పలేని స్థితిలో ఉన్నాడని, మరింత ఒత్తిడి పెంచితే షాక్ కు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కుమారుడు ఇంటికి రావడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

కొల్లాపూర్, ఫిబ్రవరి 8: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక మున్సిపల్ కార్మికుల బతుకులు అగమ్యగోచరంగా మారాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్ అన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న కేంద్రం తీరును నిరసిస్తూ కార్మికసంఘాలు ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో గురువారం జూనియర్ అసిస్టెంట్ కవితకు మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. వెంకటరమణ, ప్రసాద్, రాము, పాల్గొన్నారు.

రైతులకు భూసార పరీక్షలపై అవగాహన

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 8: మండలంలోని ఆవంచలో పాలెం కేవీకే రావేప్ విద్యార్థినులు గురువారం భూసార పరీక్షలపై రైతుల కు అవగాహన కల్పించారు. దీనివల్ల కలిగే ప్రయోజనాలు, పంటల సాగులో ఎరువులు, మందుల వాడకం గురించి వివరించారు. కార్యక్రమంలో జయశ్రీ, శ్రీజ, అంకిత, సశృతి తదితరులు పాల్గొన్నారు.

ఓటుకోసం దరఖాస్తు చేసుకోవాలి

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 8 : నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో 262 పోలింగ్ కేంద్రాల్లో లోగా 18ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో శ్రీను, ఎలక్షన్ డీటీ అనితలు కోరారు. గురువారం 262 పోలింగ్ కేం ద్రాల వద్ద బీఎల్‌ఓలు ఫైనల్ ఓటర్ లిస్ట్‌ను ప్రదర్శనగా ఉంచినట్లు తెలిపారు. మొత్తం 2,42,692 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,22,805 మంది పురుషులు, 1,20,148 మంది మహిళలు 9 మంది ఇతరులు ఉన్నట్లు తెలిపారు.

ముగిసిన ఉర్సు

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 8 : మండలంలోని జీడిపల్లిలో హజ్రత్‌ఖాజా బందేనవాజ్ ఉర్సు ఉత్సవాలు గురువారంతో ముగిసాయి. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు గురువారం ఉదయం దివ్యఖురాన్ పఠనంతోఉర్సు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఓటరు జాబితా విడుదల

చారకొండ, ఫిబ్రవరి 8 : మండలంలోని ఓటరు తుదిజాబితాను గురువారం తాసీల్దార్ ప్రమీల, డిప్యూటి తాసీల్దార్ విద్యాధరి విడుదల చేశారు. మండలంలోని 17 పంచాయతీలకు సంబంధించిన ఓటరు జాబితాను బీఎల్‌వోలకు అందజేశారు. ఆయా గ్రామా పంచాయతీల్లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన 14, కల్వకుర్తికి 7 పోలింగ్ కేంద్రాల్లో జాబితాను విడుదల చేశారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలి

చారకొండ, ఫిబ్రవరి 8 : రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని ఆ సంస్థ మండల ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి కోరారు. గురువారం మండల కేంద్రంలో తాసీల్దార్ ప్రమీళకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని చెప్పారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రక్తం నిల్వలు తక్కువగా ఉన్నదని, సమయానికి రక్తం దొరకగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అనంతరం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌కు శాలువతో సన్మానించారు.

సేవాలాల్ జయంతి అధికారికంగా నిర్వహించాలి

చారకొండ, ఫిబ్రవరి 8 : బంజారా ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం జిల్లా నేత రవినాయక్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం బంజారాహిల్స్‌లో సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

కళాశాలపై చర్యలు తీసుకోవాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 8: శ్రీనివాస పద్మావతి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం జిల్లా నోడల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో ప్రాక్టికల్ పేరుతో విద్యార్థి నుంచి రూ.వెయ్యి వసూలు చేశారని, యాజమాన్యంపై కేసు నమోదు చేసి, గుర్తింపును రద్దు చేయాలన్నారు.

ఎస్సై బాధ్యతలు స్వీకరణ

ఊర్కొండ, ఫిబ్రవరి 8 : మండల నూతన ఎస్సైగా వీరబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అయన పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సావాల సందర్భంగా స్వామివారిని అలయంలో దర్శనం చేసుకొని స్వామివారికి పూజలు చేశారు. శాంతిభద్రతలు కాపాడుతాననన్నారు.

'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

- డీఈవో గోవిందరాజులు

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజులు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 8: పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో గోవిందరాజులు సూచించారు. గురువారం పెద్దకొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. డీఈవో వెంట హెచ్.ఎం మద్దిలేటి, ఉపాధ్యాయులు సాయిశంకర్, స్వాతి, స్వామిగౌడ్ ఉన్నారు.

బీఆర్ఎస్‌పై విమర్శలు మానుకోవాలి

వంగూరు, ఫిబ్రవరి 8 : బీఆర్ఎస్‌పై విమర్శలు మాని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు పాలనపై దృష్టి కేంద్రీకరించాలని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుమరిచి గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేస్తున్నారనే అపవాదును ప్రజల నుంచి మూటగట్టుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన హితవు పలికారు.

కనీస వేతనం, ఆరోగ్య భద్రత కల్పించాలి

అమ్రాబాద్, ఫిబ్రవరి 8: తమకు కనీస వేతనం, ఆరోగ్య భద్రత కల్పించాలని విద్యుత్‌శాఖ అచ్చంపేట సబ్ డివిజన్‌లో మీటర్ రీడర్లుగా పనిచేస్తున్న 27మంది సబ్‌డివిజన్ విద్యుత్ కార్యాలయ అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం పనిభారాన్ని గుర్తించి, 30రోజులు పనిదినాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణ, దయాకర్, నరేశ్, సతీశ్, శ్రీకాంత్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాడ్జీల పంపిణీ

అమ్రాబాద్, ఫిబ్రవరి 8: మండల కేం ద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం వలంటీర్లకు పుస్తకా లు, బ్యాడ్జీలను గురువారం పంపిణీ చేశా రు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం తొలిమెట్టులో భాగంగా డిగ్రీ కళాశాల విద్యార్థు లు ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా ప్రతి శనివారం పాఠశాలలకు వెళ్లి చదువులో వెనుకబడిన విద్యార్థులకు బోధన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి రాధ, వలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మిరపపంటలో ఆర్మచురతో మంచి దిగుబడి

తాడూరు, ఫిబ్రవరి 8: మండలంలోని అంతారంలో గురువారం ప్రముఖ పురుగు మందుల కంపెనీ జీవా గ్రో లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆర్మచుర అనే తెగులు మందును వాడిన మిరపపంట క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా జీవా గ్రో లిమిటెడ్ సభ్యులు మాట్లాడుతూ ఎకరానికి 240 మిల్లీలీటర్లు పిచికారీ చేయడం ద్వారా మొక్క ఎదుగుదల, అధిక కొమ్మలు, పూత, బరువైన నాణ్యమైన కాయలు, మంచి ఎరుపురంగు కలిగిన కాయలు, దృఢమైన తొడిమలతో పంట పండిందని తెలిపారు. జీవా గ్రో కంపెనీ అల్టిమేర్ మందును ఎకరానికి 50 మిల్లీలీటర్లు పిచికారీ చేయడం వల్ల తామర పురుగు, పచ్చ పురుగు, లద్దె పురుగును సమర్థవంతంగా నివారించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వంద మంది రైతులు, కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

అమ్రాబాద్, ఫిబ్రవరి 8: 2018 సంవత్సరంలో అమ్రాబాద్ రేంజ్ పరిధిలో పురుగుల గుట్ట వద్ద ఓ జింక రోడ్డుపై బైక్‌కు అడ్డు రావడంతో కిందపడి మాచారం గ్రామానికి చెందిన మద్దెల రామకృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. దీంతో వారి కుటుంబానికి అటవీ శాఖ తరపున రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరైంది. ఈ డీడీని గురువారం జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్‌గోపిడి మన్ననూర్ అటవీ శాఖ కార్యాలయంలో మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.

మల్లేపల్లి జగన్‌కు బార్ అసోసియేషన్ మద్దతు

తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న న్యాయవాదులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 8: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం నుంచి స్థానిక న్యాయవాది దళిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఏఐసీసీ ట్రైనింగ్ కోఆర్డినేటర్ మల్లేపల్లి జగన్‌కు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా బార్ అసోసియేషన్ మద్దతు తెలిపింది. నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తికి తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ మేరకు తీర్మానం చేసిన కాపీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రఘునాథ్‌రావు, స్వామినాథ్, పర్వత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు స్వామినాథ్, జాయింట్ సెక్రటరీ జీవన్‌కుమార్, సభ్యులు కృష్ణశంకర్, భవాయిబాయి, రాంచందర్, శ్రీనివాస్, హర్షవర్ధన్‌రావు, రాజశేఖర్, రాధాకృష్ణ, లక్ష్మయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

సీఐని కలిసిన గిరిజన నాయకులు

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 8: అచ్చంపేట నూతన సీఐ జి.రవీందర్‌ను గురువారం గిరిజన సేవా సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం నాయకులు మత్రు నాయక్, రామారావు, రాజేశ్ నాయక్ ఉన్నారు.

బాధ్యతలు చేపట్టిన డీపీఆర్‌వో

డీపీఆర్‌వో కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 8: జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా జుబిశెట్టి కిరణ్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తుండగా కిరణ్‌కుమార్‌ను జిల్లా పౌర సంబంధాల అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం ఇన్‌చార్జి డీపీఆర్‌వో సీతారాం నుంచి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్‌ను మర్యాద పూర